# అపస్వరాలు

జంపాల ఉమామహేశ్వరరావు

నిన్నటికి యేడేళ్ళు మాత్రమే గిరిజ వయస్సు. కాని యివ్వాళ పదిహేడేళ్ళ ఉరికే యవ్వనపు పొంగు. పదేళ్లూ కదలి తరగల్లా గిరిజని పసితనంలోంచి పడుచుదనంలోకి విసిరేశాయి అలల చలనాన్ని మార్పునొంగించే మారుత గతిలా గిరిజ జీవిత గమనాన్ని నూతన స్థాయిలోకి గొంపోయింది కాలం.

అనివార్యమైన మార్పుపీడలు చూపుతుంటుంది, అది సహజం. కాలపరిణామ శీలం.

విప్పుమతాకినా నొప్పిపొందని ప్రేళ్లివియివ్వాళ దూరాన్నుంచే విష్వాకాశ దుష్పహంగ పీడిస్తుంది. నిన్న ప్రపంచం అంతా స్వేచ్ఛాహానంలో స్వచ్ఛందంగా దర్శన మిచ్చింది. కాని ఇవ్వాళ నంతోషోల్లాసాలతో లోచనోత్సవం చేసికోడానికి కూడా నోచుకోలేని దుస్థితి అడుగిడింది. నిన్న గిరిజ అమాయకంగా, ఆనందోల్లాసంలో ఆడుకున్న ఆట బొమ్మ. కాని ఇవ్వాళ ఎదిగిన ఓ బాధ్యతాయుత వ్యక్తి. ఇదే జీవితం. జీవితం యొక్క ఒక వెక్కిరింపు కూడా.

పరినిరోధకమైన ఆనతాంకలు అధరాల పైకి తొంగిచూడ్డానికి కూడా ప్రతిబంధకాలు ప్రగాఢమైనయ్. ఆమె ఆలోచించడం ఆరంభిస్తే ఒక్కసారి గతంలోకి గంతులిడుతుంది. తిరిగి ఒక్కక్షణంలో సుదూర భవితవ్య గగనాని కెగురుతుంది. కాని వర్తమానంమాత్రమే ఆమెలో అశాంతి, కోపాలను రగిలిస్తోంది.

అద్దంముందు నిలుచుండి ఆకారాన్ని పరిశీలించుకుంటే, ఎంతమారి పోయింది తను! . పసితనంలోని గిరిజకూ, పడుచుతనంలోని గిరిజకూ మధ్యగల వ్యత్యాసాన్ని వ్యక్త్యస్తంగా ఘోషించిందామెలోని ఓ నిగూఢస్వరం. అప్పుడు తను యవ్వనప్రాంగణంలో ఎప్పుడు అడుగు పెడతానా, ఎప్పుడు ఆ సుముహూర్తంలో శుభాక్షతలు చల్లుకుంటానా అని తహతహ లాడింది. కాని యివ్వాళ గడచిన బాల్యకాలం కోసరం కలవరిస్తోంది. నిన్నటిస్వప్నం నేటిఒక నగ్నసత్యమై మెరిసింది. ఆమె ఏ దైశే అభిలషిస్తుందో ఏతియ నిన్నప్నాలను గుండెల్లో నిక్షిప్త పరుచుకుందో అవి ఆకాశ కుసుమాలుగానే విలిచిపోతయ్. కాని ఆమెకోరికలవాకలకి అడ్డు కట్టలు పెట్టలేక పోయింది

గిరిజ గదిలో అడుగు పెడుతోన్నట గాలి విపరీతమైన వేగావేశంలో పిచ్చో దున్నహంగా తోస్తోంది. ఆగదిలోని ప్రత్యణువూ, ప్రత్యుపకరణా తనవేపు వింతగా విచిత్ర చూపులు సారిస్తోన్నయ్. అవన్నీ తన ఏకాంతాన్ని నొక్కినొక్కి చెబుతోన్నట్లున్నయ్. ఆ యేకాంతమే ఆమెను క్రమక్రమంగా అవ్యక్తమైన యే విశ్వాతీతసీమల్లోకో విసురుతోంది.

నిన్న సాయం సమయం ప్రశాంత వాతావరణంలో గిరిజ పరిణయం జరిగిపోయింది. బ్రహ్మానందాన్ని పుణికి పుచ్చుకుని, అవ్యాజ మాధుర్యాన్ని చిందిచాల్సిన ఆ ప్రత్యేక రాత్రే క్రూర

మైన పొగమంచులా మారుతోన్నట్లు తోచింది. యివ్వాళరాత్రి పదిగంటలకే. ఇకకొలది సమయంలోనే నక్షత్రాల స్పష్టహాసం నగుతుంది....

గిరిజ క్రమ క్రమంగా నిరుత్సాహిత బౌతోంది, ఆమెలోని శక్తి క్షణక్షణానికి క్షీణించి పోతున్నది. ఈ ప్రత్యేకరాత్రే ఆమె జీవిత పాత్రికలో ఆజన్మాంతం హాలహలజ్వాలల్ని చెలరేగిస్తుందని ఆమెకు తెలుసు. రాత్రింబగళ్ళ వెలుగు చీకట్లు - సుఖ దుఃఖాలు - సంతోష సంతాపాలు తెలుపు నలుపుల పూసల ఏకాంతర పర్యక్రమంలో ఓ ప్రత్యేక సూత్రంలా కూర్చబడ్డయ్. అదే ఆజన్మాంత లక్ష్యంగా అధికారం పుచ్చుకుంటుంది ప్రత్యేకంగా ఆ పీలిపూసల్ని యేరివేస్తే దరించదానికి దుస్సహం కానేరదేమో! కాని ఏరి వేయదానికి వీలుగా వున్న పూసలు కావవి. సూత్రాన్ని ఛేదించటం వినా గత్యంతరం లేదేమో! కాని అందుకుతగ్గ త్రాణ ఆమెలో శూన్యం ...అందుకు ఆమె శక్తివిహీన.

ప్రక్కమీద పడుకొంది పరసరాలు పరిశీలిస్తో. యీ పదేళ్ళలో ప్రతి ఒక్కవస్తువూ ఆమెకు సుపరిచితమే, ఒకప్పుడు తన అక్కే ఆయింటికి యజమానురాలు. కాని ఒక్కమాసం క్రిందటే అక్క యీలోకాన్నుంచి శాశ్వతంగా నిష్క్రమించింది అమరుక్షణంలోనే, తన అక్కస్థానంలో తాను నిలవడం జరిగింది.

గిరిజ కంపించింది. పదేళ్ళక్రితం తనఅక్కను వెంటబెట్టుకొని పోతున్న వ్యక్తే యివ్వాళ తన భర్త. అతడే యివ్వాళ "గిరిజారాణీ" అని మృదులంగా సంబోధిస్తాడు

కాని యివ్వాళ ఆపదాలే ఒకక్రొత్త వన్నెనీ, ఓవేరు అర్థాన్నీ ఓకొత్తపటిష్టతనీ వహించినయ్

ఆమె పవిత్రమైన అగ్నిహోమం సమ్ముఖంలో అతని జీవిత శకటంయొక్క ద్విచక్రంగా జతపర్చ బడింది. ఆచార్యులు శాపించినలా పవిత్రాగ్ని జ్వాలికల ఛాయల్లో తన్ను అతనికి అర్పించడం ద్వారా అమ్మ తన హృదయ వేదనావలాన్ని ఉపశమింప జేసికొంది. నాడు వృక్షశాఖక్రింద లేచిన నివురు గప్పిన నెవ్వుతునకలు కన్నీటి చినుకుల చిల్కరింపుతో నమసి పోయినయ్. అథస్మంలోనే అతడుమరొక క్రొత్తమొక్క నిత్తుకున్నాడు.

బయట, ఆకాశం ప్రతివస్తువునీ, మానవుని అంతశ్చక్షువు చేతకూడా గురుతింప బడని స్పర్శించజాలని అనంతమైన తన అగాధ శూన్యంలో పీడలు కప్పుతోంది. అదితన బాల్యస్మృతులతో గనక చిత్రితమైవుంటే అవి తన తీరని బాదా విమాతాలలో మఱుగు పడేవి.

వీధిగుండా ఎద్దుబండి వెడుతోన్నది. "జీవితం కూడా ఎద్దుబండి వంటిదేనమ్మా!" నాన్న మాటలు స్మృతిలో గతుక్కు మన్నయ్. అప్పుడామె అలక్ష్యంగా ఉదాసీనంగా విన్నది ఆ సత్యాన్ని యివ్వాళ దాని ఎదుర్కోలుకు తాను తటస్థపడ్డది. కళ్ళకు కట్టినట్టు అవగతం ఐంది. కాని ఆ పరమ సత్యాన్ని ఎరుక పర్చిన నాన్న గతించాడు. చీల విరిగిపోయింది. చక్రాలు చెరొకగతినీ చెదరి పొయ్యాయి. శకటం నట్టనడిరోడ్డుమీద కుప్పలా కూలిపోయింది గమ్యాన్ని సాధించలేక... లక్ష్యాన్ని చేరుకోలేక ...

చిన్నక్రిష్ణ గిరిజ ఒడిలోకి దూకింది. ఆక్షణంలో గిరిజ ఆ అమ్మాయిని నయనాంతలాలలోకి అవలోకించింది. మరుక్షణం దగ్గిరికి లాక్కొని మృదువుగా వెంట్రుకల్ని నిమిరింది మరల క్రిందకూర్చో బెట్టింది

నిన్నటి వరకు గిరిజ కృష్ణయొక్క చిన్నమ్మ కాని యివ్వాళ ఆమె కృష్ణకు మారుటి తల్లి.

"చిన్నమ్మా!" కృష్ణ కేకవేసింది, "అమ్మ ఎక్కడ కెళ్ళింది చిన్నమ్మా అమ్మతోకూడా నన్నూక్కే పంపించలేదేం!" అమాయకంగా అడిగింది,

గిరిజకళ్ళు చెమ్మగిల్లాయి కృష్ణ యింకా అమ్మకోసరం ఎదురు చూస్తోనే వుంది క్రిష్ణ కళ్లల్లో యింకా మాతృ ప్రతీక్ష మెరుస్తోనేవుంది. "అమ్మ" లా వ్యవహరిస్తుందా గిరిజ? "గిరిజా రాణి'' లాంటి పదాలు మరోనూతన అర్థాన్ని ద్యోతకం చేస్తాయే. అయినా కృష్ణయొక్క విషంటువుకు అది అర్థం చేసుకొనే వైశాల్యం ఎక్కడిది? ఆ బుల్లి బుర్రకు అంత తాహతు లేదు. కాని కృష్ణకు తెలిసిన అర్థమల్లా ఒక్కటే గిరిజ తన చిన్నమ్మ అనీ. తాను గిరిజకు అక్క కూతురనీ మాత్రమే తెలుసు

కృష్ణ ప్రశ్నకు ప్రత్యుత్తరం యోచించవ కుండా. వెళ్ళి ఆడుకోతల్లీ! లక్ష్మి ఒంటిగా ఉంది" అంది.

"అదికాదు చిన్నమ్మా! అమ్మ రేపటికల్లా వస్తుందా?" మళ్లీ అదేప్రశ్న ఆదే ఆతృత. ఆ కళ్ళల్లో అదే ధ్యానముద్ర....

గిరిజ చలించిందా మాటలతో. ఏం ప్రత్యుత్తరం యివ్వాలో ఎంత యోచించినా అంతుచిక్కక అచేతనంగా" నువ్వు లక్ష్మిని కొట్టకుండా వున్నప్పుడే వస్తుంది తల్లీ!"అంది.

ఈ మాటలు కృష్ణను సంతృప్తి పరిచినై. కృష్ణ తన చిన్నారి చేతుల్తో చిన్నమ్మ మెడను చుట్టి, అవ్యక్తంగా ముద్దెట్టుకుంది. ఆనందంతో పులకరించింది ప్రత్యంగం

గిరిజ కళ్ళు ఎదురుగా వ్రేలాడే తైల చిత్రం పైన వాలాయి. కసాయి వాడు నోరులేని మూగ జీవాన్ని హత్యచేస్తున్నాడు మరోసాధు మృగం దగ్గర్లోనే కట్టివేయబడివుంది. నెత్తురు చారలు పులుముకుని ఎర్రగా వికృతంగా అగుపిస్తో కత్తి సగం పసిరికలో గాగుంది.

అకస్మాత్తుగా కళ్ళలో ఏదిగింది అక్క దహన ఘట్టం. అక్కడే అప్పుడు ఎర్రటి అగ్నిజ్వాలలు అక్కని చుట్టేసినయ్ అక్కయ్య భస్మావశేషం చూడాల్సిన దారుణ దుస్థితి అక్క కన్నీటి చుక్కలు ఎంత వ్యధానలాన్ని నింపుకున్నయ్! అబ్బా! ఎలా ఉదాశీనంగా వుండ గలిగేడు అతను? ఎంతకఠినుడు?

తరువాత ఓ మాసం గడిచిందో లేదో.... అదే అగ్నిచ్ఛాయల సమ్ముఖంలో అక్కయ్య నడిచిన అడుగుజాడల్లోనే తను అతనితో వివాహం ఆడింది గిరిజకది తన అక్క చితి చుట్టూ ప్రదక్షిణం చేస్తోన్నట్టుగా తోచింది. రెండు సందర్భాలలోనూ అవే అగ్నికణాల ఎర్రటి సీదలు ..అదే మంత్రోచ్ఛారణం వివాహం జరిగిపోయింది. కాని ఉల్లాస సంరంభంకానీ ఉత్సాహ చైతన్యం కానీ లేకుండానే. అయితే కాల తరంగం "కన్య" నుంచీ కల్యాణకుంకుమ తాల్చిన "కాంత"గా పరివర్తన నిచ్చింది గిరిజకి. క్రమారుణ కంకణాలు ... కళ్యాణారుణ సిందూరం.

గిరిజ తిరిగి ఆ చిత్రం వేపుకే దృష్టి సారించింది. కారుణ్యపు చిన్నెలైనా కన్పించని కసాయి వాడు. మూగ వేదనతో వొగిలి పోయే సాధుమృగం... నెత్తురు చారలు పులుముకున్న కసాయికత్తి...అబ్బా! దారుణం! కళ్లు మూసుకునేందుకు ప్రయత్నించింది. కాని గుండెలోంచి దుర్భర బాధాభారం నయనాంచనాలలోకి ప్రతిఫలించింది గడచిన జీవితం ఛాయా చిత్రంలా కళ్ళముందు కదులాడు తున్నది

తన అమాయికపు శైశవం—తాను నివసించిన చిన్న కుటీరం—ప్రేమతో పెంచిన తల్లి దండ్రులు—ప్రియమైన అక్క పరిణయ మహోత్సవం—బాజా భజంత్రీలు—ఆహా! ఎంత మధురమైంది అక్కయ్య! అక్కయ్య అందాల ఛరిటా మధుర స్మృతులు మననం చేసికొంది. కొబ్బరాకులు—ఎర్రని కుంకుమబొట్టు—పవిత్రమైన అగ్నిచ్ఛాయలు— పూలదండలతో ఓ అపరి

చితవ్యక్తి—కాని, ఏమిటో యీ లాలిత్యం ? స్నేహస్పందనం !" గిరిజా! అక్కయ్య యిదిగోనమ్మా! అక్కదగ్గరకెళ్లు తల్లీ !" అంది అమ్మ.

అక్కయ్య చేతులుచాచి "రామ్మా ! గిరిజా తిరణాలకెళుతున్నాం. కావలసినవన్నీ ఆటబొమ్మలు తిన్నంతమిఠాయి కొనుక్కొస్తాను" అంది కాని తను ఉదాశీనంగా నిలబడింది.

కన్నీరు విడుస్తో అక్కయ్య పల్లకీఎక్కింది. కాని ఎంత విచిత్రం! తరువాత తిరిగి వచ్చినప్పుడు ఎంత అందంగా కన్పించింది! పెదాలు దొండపండులా ఓ వింత ఆకర్షణని సంతరించుకొన్నయ్, ధరించిన జిలుగువసనాలు భాగ్యరేఖను బహిరంగ పరిచినయ్ నిజంగా గి రి జ సంతోషంలో తేలిపోయిందప్పుడు తెరచాప లెత్తుకొంటూ.

అక్కయ్యతోనే వున్నాడుఆ అపరిచిత వ్యక్తి కూడా. "పాదు తీసుకుంటారేమో కనుక్కో గిరిజా బావగార్ని" అంది అమ్మ.

గిరిజ బావగారికి చేరువగా వెళ్ళింది. కాని సిగ్గు తెరఅడ్డం పడింది. అవ్యక్తమైన భయంతో హృదయం ఎందుకో కంపించింది అతడు . అపరిచిత వ్యక్తి అతని దగ్గరకు, మరింత దగ్గరకు లాక్కొని హృదయానికి అంటుకుపోయేలా హత్తుకున్నాడు గాఢంగా దట్టమైన వల్లని పెదాలు—ముక్కు పుటాల్లో పొడుగుపాటి వెంట్రుకలు—ఓపాడు గబ్బు—ఛీ— విముక్తి కోసరం పెనగులాడింది ఆ ప్రయత్నంలోనే అతని బుగ్గపైన గంటుపెట్టి తప్పించుకోగల్గింది తను.

గిరిజ వాస్తవ జగత్తులోకి వచ్చింది, మామూలు శూన్యాకాశం. దిఙ్మండలంలో క్రమక్రమంగా అదృశ్యమయ్యే చెట్లు యిండ్లు. అబ్బా! ఏం బాల్యం! ఎంత విసురుగా విసవిసా నడచిపోయింది! బాల్యయవ్వనాల నడుమగా జీవిత కుడ్యం క్రమక్రమంగా ఎదుగుతోంది,

కీచురాళ్ళ కిచకిచలు ఆరంభమైనై రాత్రి మెల్లగా ప్రవేశిస్తోన్నది. తూర్పుగా ఓ నక్షత్రాల జంట ఒంటరిగా నిలుచుంది ప్రవేశించబొయ్యే సమయాన్ని కలవర పెట్టడానికి.

గిరిజ చెక్కిళ్ళపైన రెండు పెద్ద కన్నీటి చుక్కలు రాలినయ్. వెంటనే తుడుచుకొంది, దుశ్శకునం కాదుగదా యిది! ఈ రాత్రే తన శోభనపురేయి—తన శో - భ - న - పు - రే - యి మొట్టమొదట అక్కయ్యకు—తరువాత యిప్పుడు తనకు యిక్కడే . ఈ గదిలోనే...అక్కయ్య తన అంతిమశ్వాసం విడిచింది దీని ప్రక్కగదిలోనే యిక్కడే తనకు "గిరిజా ! అయ్యో ! తల్లీ ! " అని శబ్దించినట్లు, ప్రతి శబ్దించినట్లు వినిపిస్తయ్

ఒక్క నిట్టూర్పుతో తన ఆలోచనలకి పలాయనం అలవర్చాలని ప్రయత్నించింది. క్రింది గదిలోకి వచ్చేసి మామూలుగా తను రోజూ అలంకరించుకునే అద్దంముందు నిలబడి తన అందాన్ని, శో భ ని పరిశీలించుకొంది. తన చెక్కిళ్లు అద్దాల్లా ఓ విద్యమైన తళుకుతో కులుకుతున్నయ్ అవయవాలు తీర్చి దిద్దినట్టుగా సోయగాలు సంతరించుకొంటున్నయ్! "తారుణ్యంలోని లావణ్యశకలం గిరిజ" ప్రస్ఫుటం చేస్తోన్నది అద్దంలోని ప్రతిబింబం.

కాని అక్కయ్య చెక్కిళ్లు వాడిపొయ్యాయి-చేతుల్లో ఎముకలు పొడుచుకొచ్చాయి. తెల్లగా మెరిసే ఆ పలువరస వికారంగా తయారైన ఆ ముఖంలో వికృతంగా నివ్వుతున్నై. విశాల

మైన నీలాలకళ్లు లోపలకు పీక్కుపోయ్యాయి. అక్కయ్య తన చరమ ఘడియలదాకా" గిరిజా. నీ వివాహాన్ని చూడాలని మక్కువ పడుతో న్నాను ఎంతో నాన్నలాగే నేనుకూడా నీ చేతులు కళ్యాణ కుంకుమ శాల్పకపూర్వమే ఈ లోకం మంచీ నిర్గమిస్తున్నాను చెల్లీ !" అంది ఆమె యిప్పుడెక్కడుందో ? ఏ ఊహాతీత సీమల్లోనో ఉండే వుంటుంది. గిరిజ పరిణయ మహోత్స వాన్ని చూడాలని ఎంత ఆతృత చెందింది!

గిరిజ "చూడు - చూడక్కా! నీ గిరిజ వివా హిత ఐంది. యివ్వాళనే చెల్లి గిరిజ శోభనపు రేయికూడా ..."అవ్యక్తంగా అరిచింది.

వెంటనే సంబాళించుకుంది. పక్క మీద కూర్చుంది తన వెన్నెముక విరిగిపోతున్నట్టుగా బాధపడింది. లోకప్పుకో మూల ఓ సాలెగూడు అగుపిస్తోంది సాలీడు తన పరిమాణాన్ని విస్తృ తంచేసే ప్రయత్నంలో మెల్లగాపైకి పాకుతుంది! గిరిజ తను సాలిగూళ్ళల్లో చిక్కుకు పోయినట్టు కలవరపాటు చెంది పడుకొంది.

చీకటి ప్రవేశించింది నక్షత్రాల నవ్వులు ఆ చీకట్లో వెలుగు రేఖల్లా స్పష్టంగా తళుక్ తళుక్ మంటోన్నయ్.

వెచ్చని నిశ్వాసపు స్పర్శ గిరిజని సుషుప్తి లోంచి జాగృతి కల్గించింది. ప్రగాఢమైన పిపా సతో చలిస్తున్న రెండు పెదాలు తన ఎఱ్ఱటి పెదాలు చుంబించడానికి ప్రయత్నిస్తున్నయ్. గిరిజ బెదరిపోయింది కురంగిలా, పశు శక్తి వించుకున్న కాముక హస్తద్వయం తనవి గాఢంగా చుట్టేస్తోన్నది బయట చీకటి నల్లగా వ్యాపించింది. ఆకాశంకూడా బహుశా ఈ దృశ్యాన్ని చూడలేక కళ్లు మూసుకున్నట్టుంది.

దట్టమైన నల్లని పెదాలు—ముక్కు పుటాల్లో పొడుగుపాటి వెంట్రుకలు—ఓవింత గుబాళింపు- దగ్గరకు మరింత దగ్గరకు నల్లటి, ఆ నల్లటి కళ్ళ గుంటలు తనముఖంలోకి చూస్తోన్నయ్. గిరిజ వణికిపోయింది. తన ముఖంలోకి ముఖంపెట్టి చూసే ఆ ముఖాన్ని గాఢంగా తన్నదిమే ఆ హస్త ద్వయాన్ని నెట్టివేయాలని ప్రయత్నిం చింది.

గిరిజ చేతులు వెనక్కు నెట్టివేయబడ్డయ్. యివ్వాళ స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా, సంతోషోల్లా సాలలో ఆడుకునే ఆటబొమ్మకాదు గిరిజ. నేడు ప్రపంచాన్ని ఎదుర్కునే, సంసారాన్ని మోసే ఎదిగిన ఓ బాధ్యతాయుత అర్ధాంగి గిరిజ...

(ఓ ఆంగ్లకథకి ప్రతిబింబం)

